జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం 7-6-2024
పేజీలు :8



## సానిటేషన్ సిబ్బందితో సమీక్ష నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి

**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 5 ప్రజా జ్యోతి:** ఇంజనీర్స్ మరియు శానిటేషన్ ఎస్ఐలతో మీటింగ్ ఏర్పాటు చేసి ఖమ్మంలో ఉన్న అన్ని డివిజన్లో ఎక్కడెక్కడ కాలువలు పుడుకుపోయి నీరు పోకుండా ఉన్నదో వాటిని తక్షణమే గుర్తించి ఆ విషయం అసిస్టెంట్ కమిషనర్ కి చెప్పి అసిస్టెంట్ కమిషనర్ కమిషనర్ తో చెప్పి కమిషనర్ ఏఈ కీ ఆదేశాలు ఇవ్వడానికి చాలా సమయం పడుతుంది అందువలన ఏ డివిజన్ ఎస్ఐలు ఆ డివిజన్ సంబంధిత కి చెప్పి ఆ సమస్యనీ త్వరగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని శానిటేషన్ ఎస్ఐలతో చెప్పారు ఏఈ లు అందరూ శానిటేషన్ ఎస్ఐలు చెప్పినటువంటి నీరు ఆగే ప్రదేశాలను నీరు ఆగకుండా తక్షణమే క్లియర్ చేయించాలని సూచించారు . వర్షాకాలం స్టార్ట్ అవుతున్నందున జవాన్లు మరియు ఎస్ఐలు ఇంజనీరు డిపార్ట్మెంట్ వాళ్లు కోఆర్డినేట్ చేసుకొని పనిచేయాలని సూచించారు.



మిగతా 3లో

## జూన్ 9న జరిగే గ్రూప్ ప్రిలిమినరీ పరీక్షల ను కట్టుదిట్టంగా నిర్వహించాలి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి

**ఖమ్మం ప్రతినిధి జూన్ 6 ప్రజా జ్యోతి.** జూన్ 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, అధికారులు ఎటువంటి చిన్న తప్పిదాలు జరుగకుండా, గతంలో నిర్వహించిన పరీక్షల అనుభవంతో జూన్ 9న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేలా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేపట్టాలని అన్నారు. ప్రశ్నా పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను సన్నద్ధం చేయాలని,




## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మన్నికగా ఉండేలా యూనిఫామ్స్ కుట్టాలి

**ఖమ్మం ప్రతినిధి జూన్ 6 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మన్నికగా ఉండేలా యూనిఫామ్స్ కుట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కొనిజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా స్వయం సహాయక బృందాలచే పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, యూనిఫామ్స్ కుట్టే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా యూనిఫామ్స్ కుడుతున్న మహిళలతో ఆయన మాట్లాడారు. ఎన్ని యూనిఫామ్స్ కుట్టడానికి ఇచ్చారు, రోజుకు ఎన్ని కుడుతున్నారు, ఇప్పటివరకు ఎన్ని కుట్టారు, ఎప్పటి వరకు ఇచ్చినవన్ని పూర్తవుతాయి అని అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్స్ దుస్తులను నాణ్యమైన దారంతో బాగా కుట్టాలని సూచించారు. బటన్, కాజా యంత్రాలతో బటన్లు, కాజాలు వేస్తున్న ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించిందని తెలిపారు. ప్రభుత్వం అప్పగించిన యూనిఫామ్ కుట్టే పనే కాక, ప్రయివేటుగా బట్టలు కుట్టే పనిని కొనసాగించాలన్నారు. రెగ్యులర్ గా ప్యాంట్, షర్ట్ లు కుట్టడం చేయాలని, లోకల్ మార్కెట్ లో డిమాండ్ ఉన్న దుస్తుల తయారీకి ప్రభుత్వం నుండి స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిఇఓ సోమశేఖరశర్మ, ఎంఇఓ శ్యామ్సన్, కొనిజర్ల ఎంపిడివో రోజారాణి, ఏపీఎం సుశీల, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యామ్నాయ పంటలు వైపు రైతులు అడుగులు

**కూరగాయల సాగుతో లాభాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న రైతు వట్టికుంట సత్యనారాయణ**

**బోనకల్, జూన్06, ప్రజా జ్యోతి:** మార్కెట్లో నిరంతరం కూరగాయలకు మంచి డిమాండ్ ఉంటుంది. ప్రతి కుటుంబానికి యేడాదిలో 365 రోజులు కూడా వెజిటేబుల్స్ అవసరం. ఇందుకు అనుగుణంగా కొందరు రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేస్తూ.. అధిక లాభాలు గడిస్తున్నారు.ఆధునిక పద్ధతుల్లో కూరగాయలు సాగు చేస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు స్టేషన్ రావినూతల గ్రామానికి చెందిన రైతు వట్టికుంట సత్యనారాయణ,ఆయన తనకున్న మూడూ ఎకరాల భూమిలో ఒక ఎకరం భూమిలో ఈ సంవత్సరం నుంచి కూరగాయలను సాగును చేపట్టాడు.మరో రెండు ఎకరాల్లో పత్తి,మొక్కజొన్న సాగు చేయనున్నట్లు తెలిపారు.మారుతున్న వాతావరణ పరిస్థితులు, వాతావరణం అనుకూలంగా లేక పోవడం,మరో వైపు కూలీల కొరతతో పాటు,రేట్లు పెరగడంతో తాను తన కుటుంబ సభ్యులతో కలసి కూరగాయల సాగును ఎంచుకున్నట్లు తెలిపాడు.తన కుమారుడు నాగేశ్వరరావు చేదోడు వాదోడుగా ఉంటూ సాగులో సహాయ పడుతున్నట్లు తెలిపారు.



# జూన్ 9న జరిగే గ్రూప్ ప్రిలిమినరీ పరీక్షల ను కట్టుదిట్టంగా నిర్వహించాలి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి

వానాకాలం పంట సీజన్ ప్రారంభమవు తుందని, రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ మన రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీ లో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ లకు సీఎస్ తెలిపారు. రాబోయే 20 నుంచి 25 రోజుల వ్యవధిలో చాలా వరకు రైతులు విత్తనాలను కొనుగోలు చేస్తారని, ఈ సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకిలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలీ విత్తనాలు ఎక్కడా విక్రయించకుండా చూడాలని, నకిలి విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లు రశీదు తీసుకోవాలని, సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎస్ సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలపై రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. వానా కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమయ్యే పచ్చి రొట్టె విత్తనాలు సైతం అందుబాటులో ఉంచాలని, వరి సన్న రకాల విత్తనాల స్టాక్ లు ఉంచాలని తెలిపారు. పత్తి విత్తనాలను రైతులకు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు అవసరమైన రకాల విత్తనాలు అందుబాటులో లేని పక్షంలో త్వరితగతిన సదరు విత్తనాల స్టాక్ మార్కెట్ లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మంచి విత్తనాలు రైతులు వినియోగించాలని అన్నారు. జిల్లాలో ముందుగా ఎక్కడ వ్యవసాయం ప్రారంభమవుతుందో, ఎక్కడ నాట్లు వేస్తారో ఆ ప్రాంతాలలో ఎరువులు, విత్తనాలు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. నకిలీ విత్తనాల గురించి సమాచారం అందితే వెంటనే మీడియా ద్వారా రైతులను అప్రమత్తం చేయాలని, నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వారిపై పి.డి. యాక్ట్ క్రింద కేసులను నమోదు చేయాలని, సదరు సమాచారాన్ని సైతం మీడియాకు ఎప్పటికప్పుడు అందించాలని సీఎస్ సూచించారు. వానాకాలం సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు నిపుణుల ద్వారా అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. ద వేసవికాలంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీటిని విజయవంతంగా సరఫరా చేయడంలో అధికారులు సఫలీకృతులయ్యారని, ఇదే స్ఫూర్తితో రాబోయే 20 రోజులలో సైతం అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి సరఫరాను జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి ఇంటికి సరిపడా త్రాగునీరు సకాలంలో సరఫరా అయ్యేందుకు అవసరమైన చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలని సిఎస్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటినీ సందర్శించి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా స్థితిగతులను పరిశీలించి నివేదిక సమర్పించాలని సీఎస్ పేర్కొన్నారు.

సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని, దీనిని క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయక బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సిఎస్ పేర్కొన్నారు.



## నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్సు రద్దు చేస్తాం.

**మధిర వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు హెచ్చరిక.**

**ముదిగొండ జూన్ 06(ప్రజా జ్యోతి) :** వానాకాలం పంటల సీజన్ లో రైతులకు నకిలీ విత్తనాలు,ఎరువులు విక్రయిస్తే లైసెన్సును రద్దు చేస్తామని మధిర వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు(ఏడిఏ) కొంగర వెంకటేశ్వరరావు పురుగుమందుల దుకాణదారులను హెచ్చరించారు. ముదిగొండ రైతు వేదికలో పురుగుమందుల దుకాణ దారుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు విత్తనాలు విక్రయించి నప్పుడు బిల్లులపై రైతుల సంతకాలు తీసుకో వాలన్నారు. లైసెన్స్ ఉన్న పురుగుమందుల డీలర్స్ కు ఓ ఫామ్స్ తప్పకుండా ఉండాలన్నారు. విత్తనాలు, ఎరువులు విక్రయించి నప్పుడు రైతుల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. నాసిరకమైన విత్తనాలు, ఎరువులు ,రైతులకు అంట గట్టొద్దని,అలా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ పురుగుమందుల దుకాణాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు చెప్పారు. ఈసమావేశంలో ఏవో మందుల రాధ,ఏఈఓ ఏ మౌనిక, పురుగుమందులు,విత్తన డీలర్స్ పాల్గొన్నారు.

## మేడేపల్లిలో బడిబాట ప్రారంభం.

**ముదిగొండ జూన్ 06(ప్రజా జ్యోతి) :** మండలపరిధిలో మేడేపల్లిలో జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు గురువారం బడిబాట ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామంలోనే కరపత్రాలు పంపిణీ చేస్తూ,ఇల్లు,ఇల్లు తిరుగుతూ విద్యార్థులను బడికి పంపించాలని చెప్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హైస్కూల్ హెచ్ఎం బండి నాగేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలో కనీస సౌకర్యాలతోపాటు,నాణ్యమైన విద్య,పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత శాతాన్ని,ఎన్ఎంఎంఎస్ తోపాటు,క్రీడల్లో సాధించిన విజయాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ఈనెల 12న ప్రారంభమై పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులను చేర్పించాలని



కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల పీఈటి బి కృష్ణయ్య,పంచాయతీ సెక్రటరీ మహమ్మద్ సాహెబ్ అలీ,పాఠశాల ఉపాధ్యాయినిలు, పాఠశాల అభివృద్ధి ప్రదాత సామినేని శంకర్రావు,అంగన్వాడి వర్కర్స్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన మిషన్ భగీరథ కార్మికుడు

**గుజ్జ బొందయ్య పై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్**

**తిరుమలాయపాలెం, జూన్ 6, ప్రజా జ్యోతి :** ఖమ్మం పార్లమెంటు ఎన్నికల ఫలితాలు విడుదల రోజున ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి రాజకీయ పార్టీ విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగి ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని బచ్చోడు గ్రామానికి చెందిన గుజ్జ బొందయ్య వీఆర్ఏ గా పనిచేస్తున్నాడు గత కెసిఆర్ ప్రభుత్వం వీఆర్ఏలను పర్మినెంట్ చేస్తూ వివిధ ప్రభుత్వ శాఖల్లోకి నియమించారు కానీ జూన్ 4వ తేదీన పార్లమెంటు ఎన్నికల్లో ఫలితాలు వెలువడటంతో ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయోత్సవ ర్యాలీలో డీజే చప్పుళ్లకు ప్రభుత్వ ఉద్యోగి అయిన గుజ్జ బొందయ్య కాంగ్రెస్ జెండా పట్టుకొని డాన్సుల్లో పాల్గొనడం చర్య నియంశమైంది ప్రభుత్వ ఉద్యోగి అయిన గుజ్జ బొందయ్య ఒక రాజకీయ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం పై ఉన్నతాధికారులు అతనిపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



## డాక్టర్ మట్టా దయానంద్ ను కలిసిన బేగ్ నాగుల్ మీరా..

**తల్లాడ, జూన్ 6 (ప్రజా జ్యోతి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ను కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ సెల్ నాయకులు, తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన బేగ్ నాగుల్ మీరా కలిశారు.



గురువారం సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు చర్చించుకున్నారు. అనంతరం నాగుల్ మీరా మాట్లాడుతూ మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించి మాట్లాడినట్లు తెలిపారు.

## ఎంపీ బలరాం నాయక్ ను కలిసిన అడపా అనిల్ చౌదరి

**తల్లాడ, జూన్ 6 (ప్రజా జ్యోతి న్యూస్):** మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ని తల్లాడ మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి గురువారం కలిశారు. మాజీ ఆత్మ కమిటీ



చైర్మన్ నున్న రామకృష్ణతో పాటు ఆయన ఎంపీనిగ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీగా ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నున్నా యువసేన కమిటీ సభ్యులు ఉన్నారు.

# దాసరి సేవలు సమాజానికి అవసరం:ఎమ్మెల్యే

- బేతుపల్లి చెరువులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్...
- ఎమ్మెల్యే దంపతులను సన్మానిస్తున్న దాసరి కుటుంబ సభ్యులు..





**సత్తుపల్లి జూన్ 6 ప్రజా జ్యోతి ఆర్.సి.:** నేటి సమాజంలో ఎంతోమంది స్వార్థంతో జీవిస్తుంటారు... సమాజానికి ఏమి సేవ చేయాలి అనుకునేవారు అరుదుగా దొరికే ఆణిముత్యాలు దాసరి కుటుంబం అని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన మండల పరిషత్ ఉప అధ్యక్షుడు దాసరి వెంకట్రామిరెడ్డి (చిట్టి నాయన) రాజకుమారి ల ఏకైక కుమారుడు దాసరి మధుమోహన్ రెడ్డి(మధుబాబు) సేవలు సమాజానికి ఎంతో అవసరమని కొనియాడారు. నేటి సమాజంలో స్వార్థంతో ఉన్నవారు ఎక్కువగా ఉన్నారని ప్రజలకు సేవ చేసే ఉద్దేశం వీరికి కలగటం గంగారం గ్రామ ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. గంగారం గ్రామంలో వెలుగు కోసం 150 కరెంట్ స్తంభాలను ఏర్పాటు చేయటం, గణేష్ బతుకమ్మ నిమజ్జనం కోసం భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు చెరువులోకి ర్యాంప్ కోసం పనులు చేపట్టేందుకు గురువారం ఇరిగేషన్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాసరి కుటుంబం ఎన్నో సంవత్సరాల నుంచి ప్రజలకు సేవ చేస్తున్నారని గతంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు, గుడి నిర్మించడం ,పాఠశాల అభివృద్ధికి తోడ్పడటం విద్యార్థులకు ఉచితం నోట్ బుక్స్ పంపిణీ చేయడం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు నగదు అందజేయడం గంగారం పాకల గూడెం రామ గోవిందపురం వంటి గ్రామపంచాయతీలు ఉచిత మంచి నీటిని అంద చేయడమే కాకుండా, ఆపద లో ఉన్నవారికి నేనున్నానంటూ ధైర్యాన్ని నూరిపోస్తున్న మధు మోహన్ రెడ్డి వారి తల్లిదండ్రులను అభినందించారు. సమాజం కోసం పాటుపడే వారికి నేను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. బేతుపల్లి చెరువు చుట్టూ మట్టి తోలించి టూరిజం స్పాట్ గా ఏర్పాటు చేయటం సొంత ఖర్చులతో ప్రజల అవసరాల కోసం వీరు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఆమె వెంట కోలగట్ల చెన్నకేశవరావు, కావేటి అప్పారావు, కరాటే రమేష్, జల్లిపల్లి వాసు, కర్నాటి వెంకట్రావు, యామాల ముత్యాలరావు, చిమట వెంకటేశ్వరరావు, మొగిలిచర్ల మోహనా చారి, పారేపల్లి బాలాజీ, చిన్నివెంకటేశ్వరరావు, కాలసాని నాగేశ్వరరావు, చిన్ని వెంకటేశ్వరరావు, కోటమర్తి జవహర్లాల్, కోటమర్తి రమేష్, నడ్డి రాంబాబు, వలపర్తి మోహన్రావు ,పాకనాటి రాములు, కొండపల్లి పల్లుబుడు, బత్తుల నారాయణ, బందారు మారేష్, బత్తుల కోటయ్య, బందారు చినబాబు, సమయంతులు బ్రదర్స్, బెజవాడ శ్రీనివాసరావు, వాడే మల్లేష్, షేక్ సుభాని, బెజవాడ మనోజ్, వుకే చలమారావు, కంచి శ్రీనివాసరావు, బందారు జగదీష్, యామాల భోగేశ్వరరావు, ముత్తా అబ్బులరావు తదితరులు ఉన్నారు.

## రామ సహాయం వెంకట్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర. వెంకట వీరయ్య



**కూసుమంచి జూన్06 ప్రజా జ్యోతి :** కుసుమంచి మండలంలోని పోచారం గ్రామంలో మాజీ ఎంపీపీ రామ సహాయం వెంకట్ రెడ్డి తల్లి రామ సహాయం పద్మమ్మ ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం పోచారంలోని వారి స్వగ్రామానికి వెళ్లి వెంకట్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు ఈకార్యక్రమంలో కల్లూరు గూడెం సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు రావు, సురేష్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు .

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**కూసుమంచి జూన్06 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి గెలుపు కోసం కృషి చేసిన రాయల నాగేశ్వరరావు ని అభినందించారు.

# వివాదాస్పదంగా మారిన డొంక రహదారి



**కారేపల్లి, జూన్ 6, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పాత కమలాపురం గ్రామపంచాయతీ చిమ్మా తండ గ్రామ సమీపంలో రైతుల చేలకు వెళ్లే డొంక రహదారి మార్గం వివాదాస్పదంగా మారింది. గతంలో ఈ రహదారి మార్గం ద్వారా చేలకు వెళ్లాలంటే రైతులు నానా ఇబ్బందులు పడేవారు. సమస్యను గుర్తించిన మాజీ సర్పంచ్ గుగులోతు పద్మ మంగ్య నాయక్ చొరవతో డొంకదారిని రహదారి మార్గంగా మార్చారు, అయితే రహదారి పక్కన గతంలో వరద నీరు క్రిందకు వెళ్ళిపోయేది అయితే పలువురు రైతులు తమ చేలగట్లకు మట్టి వేయడంతో వరద నీరు క్రిందికి పోయే మార్గం లేదు ఈ క్రమంలో రహదారి ప్రక్కనే ఉన్న గుగులోత్ వస్య ఇటీవల రహదారి మార్గం పైకి మట్టి పోశాడు దీంతో వరద నీరు రహదారిపైనే నిలిచిపోయే అవకాశాలు ఏర్పడ్డాయి. ఈ విషయమై పలువురు రైతులు వరద నీరు పోయే మార్గం లేదని ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు. అయితే గురువారం ఉదయం పలువురు రైతులు గుగులోతు మంగ్య నాయక్ వివాదాస్పద రహదారి మార్గం వద్ద రైతులతో మాట్లాడిన ఎటువంటి పరిష్కారం లభించలేదు, ప్రధానంగా దిగువ భాగంలో ఉన్న రైతులు సమన్వయంతో ఆలోచిస్తేనే సమస్య పరిష్కారమయ్యే అవకాశాలు ఉన్నాయి, అయితే దిగువ ప్రాంతానికి వెళ్లే రైతులు మల్లాది వెంకట్రావు, చెరుకుమళ్ళ శ్రీను, కొత్త సత్యనారాయణ, వీరు నాయక్, తోటకూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారుల జోక్యంతోనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



## బోటి తండాలో రహదారిపై మురుగునీరు.

**కారేపల్లి, జూన్6, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పాత కమలాపురం పంచాయతీ బోటి తండా గ్రామంలో రోడ్డుపైనే మురుగునీరు దర్శనమిస్తుంది. బోటితండ గ్రామంలోని భూక్యా సోములు, భూక్యా జీవన్ ఇంటి నుండి వచ్చే నీరు సైడ్ కాలవలోకి వెళ్లకుండా పక్క ఇంటి వ్యక్తి రోడ్డుపైన అడ్డంగా మట్టి పోశారు. ఈ విషయమై జీవన్, తరుణ్ లు పంచాయతీ కార్యదర్శి రోజాకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. ఈ క్రమంలో గురువారం బాధితులు విషయాన్ని మీడియా దృష్టికి తీసుకుని వచ్చారు వెంటనే ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి రోజా దృష్టికి తీసుకొని వెళ్లగా, ఇప్పటికే ఆ విషయం తమ దృష్టికి వచ్చిందని ఆ ఇంటి పక్కన ఉన్న శ్రీను అనే వ్యక్తికి మట్టి తీయమని చెప్పామని రోడ్డుపైన పోసిన మట్టి తీశాడు కానీ కాలువ మట్టి తీయలేదని ఈరోజు పంచాయతీ సిబ్బందితో మట్టి తొలగిస్తామని పేర్కొన్నారు. సాయంత్రం పంచాయతీ సిబ్బంది సహాయంతో హుటాహుటిన

# ప్రభుత్వ బడుల్లోని నాణ్యమైన విద్య.

**ప్రారంభమైన బడిబాట కార్యక్రమం.**

**కారేపల్లి,జూన్ 06, ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు సకల సౌకర్యాలతో మెరుగైన విద్యా బోధన బోధించబడుతుందని, విద్యార్థి మేధో శక్తికి తగిన విధంగా విద్యాబోధన ఉంటుందని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య అన్నారు.సర్కారు బడుల్లో విద్యార్థుల నమోదు పెంచడమే లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట(6-11 వరకు) కార్యక్రమం గురువారం ప్రారంభమైంది.ఈ బడిబాట కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ సౌజన్య ఆధ్వర్యంలో కారేపల్లిలో ర్యాలీ చేపట్టి,ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సౌజన్య మాట్లాడుతూ...ఈ బడిబాట కార్యక్రమంలో 2024-25 విద్యా సంవత్సరానికి పాఠశాల వయసు పిల్లలను గుర్తించడం జరుగుతుందని అన్నారు. సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందించడంతోపాటు, భవిష్యత్తులో విద్యార్థికి ఉపయోగపడే విధంగా విద్య బోధన ఉంటుందని అన్నారు.విద్యార్థికి బట్టి పట్టించే విధానానికి స్వస్తి పలికి,మేధోసంపత్తితో స్వయంగా ఆలోచింపజేసే




ధోరణి విద్యార్థికి కల్పించడంలో సర్కారు బడుల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ వివో నాయిని కృష్ణవేణి, అధ్యాపకులు సంధ్యారాణి,ఎండి సమీన కౌసర్,శ్రీలత, కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విజయలక్ష్మి, విజయ, మమత, నూర్జహాన్, స్వాతి, కవిత పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మజ్జిగ, స్వీట్లు పంపిణీ.



**కారేపల్లి, జూన్ 6, ప్రజా జ్యోతి :** తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వేసవిలో ప్రజలకు అవసరమైన మజ్జిగ, స్వీట్లు పంపిణీ కార్యక్రమం గురువారం సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో జరిగింది. ఏపూరి శేషయ్య రాంబాయమ్మ ల జ్ఞాపకార్థం గుడ్ మార్నింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రూప్ అడ్మిన్ పుచ్చకాయల శ్రీనివాసరావు నేతృత్వంలో ఏపూరి లక్ష్మీనారాయణ భారతి దంపతుల ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపూరి రంగయ్య, కిషన్ రావు,నాగేశ్వరరావు, వీరయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. గుడ్ మార్నింగ్ గ్రూప్ సభ్యులు వడ్డె వెంకటయ్య, నెహ్రూ, రాకేష్, సురేష్, నరేష్, మల్లయ్య, మోహన్, చారి తదితరులు పాల్గొన్నారు.

# విత్తన విక్రయ షాపులలో విత్తన నిల్వల వివరాల పట్టిక రైతులకు అర్థమయ్యేలా తెలుగులో ఉంచాలి జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



**ఖమ్మం ప్రతినిధి జూన్ 6 ప్రజా జ్యోతి:** విత్తన విక్రయ షాపులు, తమ షాపులో ఉన్న విత్తనాలు, నిల్వ వివరాలు రైతులకు అర్థం అయ్యేలా తెలుగులో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, స్థానిక గాంధీ చౌక్, బర్మా షెల్ రోడ్ లోని విత్తన, ఎరువుల విక్రయ దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, షాపులలో స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిస్ బుక్, బిల్ బుక్ లను, విత్తన బస్తాలపై లాట్ నంబర్, ఎం.ఆర్.పి. రేటు, బ్యాచ్ నెంబర్, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించారు. ఎరువులు, విత్తన అమ్మకాలకు తగిన అనుమతులు పొందిన పత్రాలను పరిశీలించి, దుకాణదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ఏ ఏ ప్రాంతాల నుండి వస్తున్నది, ఏ ఏ రకాలు అడుగుతుంది అడిగి తెలుసుకున్నారు. ఇతర షాపులకు అమ్మినది, రైతులకు నేరుగా అమ్మినది రిజిష్టర్లు విడి విడిగా నిర్వహించాలన్నారు. షాపుల వద్ద విత్తన కొనుగోలుకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఎక్కడి నుండి వచ్చింది, ఏ పంట సాగు చేస్తున్నది, గత సీజన్ లో ఏ పంట సాగు చేసింది, ఏ రకం విత్తనాలు కొంటున్నది, షాపు వారు ఎం.ఆర్.పి. రేటుపై ఇస్తున్నారా, అదనంగా అడుగుతున్నారా అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ లో 240 రకాలు ఉన్నట్లు, ప్రతి రకం ఒకే విత్తనాలని, ఒకే దిగుబడి ఇస్తాయని, పేరును చూసి, అదే రకం విత్తనాలు కావాలని, ఆ రకానికి డిమాండ్ పెంచి, రైతులు ఇబ్బందులు పడొద్దని తెలిపారు. భూమి పరిస్థితి, యాజమాన్య పద్ధతులను బట్టి, దిగుబడి ఉంటుందని, విత్తన రకాన్ని బట్టి కాదని, అన్నిటికీ సమాన దిగుబడి వస్తుందని అన్నారు. రైతులు తమ భూముల్లో ఒకటికి మించి రకాల విత్తనాలను కొనుగోలు చేసి సాగుచేయాలని కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా గల అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు అధికారులతో కూడిన టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని అన్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. పోలీసు, రెవెన్యూ అధికారులను సమన్వయము చేసుకుని అన్ని దుకాణాలలో క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. నకిలీ ఎరువులు, విత్తన విక్రయాలను ఎంతమాత్రం సహించేది లేదని, రైతులను నష్టపరిచే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. జిల్లాలో విత్తనాలు ఎలాంటి కొరత లేదని, అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. రైతులు ప్యాక్ చేసిన విత్తనాలు మాత్రమే కొనాలని, లూజ్ విత్తనాలు, సీల్ తీసిన విత్తనాలు కొనవద్దని ఆయన అన్నారు. విత్తనాలు కొనే ముందు రైతులు హోలోగ్రామ్ చూసి కొనాలని ఆయన తెలిపారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలోను, రైతు వేదికల వద్ద రైతులకు అవగాహన కార్యక్రమాలు విస్తృత పరచాలన్నారు ఈ తనిఖీలో కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస రావు, ఖమ్మం అర్బన్ మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు, అధికారులు, తదితరులు ఉన్నారు.




# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య..

**అన్నారుగూడెంలో బడిబాట కార్యక్రమం..**

**తల్లాడ, జూన్ 6 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ, పాఠశాల హెచ్ఎం దామోదర్ ప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతోపాటు సౌకర్యాలు కల్పిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశా లలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డాక్టర్ శీ లం పాపారావు కు పితృ వియోగ

**ఖమ్మం జూన్ 6 ప్రజా జ్యోతి.:** నాయకుడు , ప్రముఖ డాక్టర్ శీలం పాపారావు ( సర్జన్ ) తండ్రి శీలం రామచందర్ గురువారం ఖమ్మంలో మృతి చెందారు. పలువురు ప్రముఖులు రామచందర్ మృతి పట్ల సంతాపం ప్రకటించారు . లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , వీర నారీమణుల ఆశయ సాధన సమితి గౌరవాధ్యక్షులు షేక్ నజీమా , జిల్లా అధ్యక్షులు భూక్య ఉపేంద్ర బాయి , ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , టీ జే ఎస్ జిల్లా నాయకులు జంగిపల్లి రవి , ప్రముఖ వైద్యులు రవి లు భౌతిక కా యాన్ని సందర్శించి , నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఎల్ హెచ్ పి ఎస్ , ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు ,వీరనారి మణుల ఆశయ సాధన సమితి నాయకులు చందు ,జ్యోతి , శ్వేత , పెదపాక నాగభూషణం , జయ ,జగదీష్ ,వీరన్న , జంగిపల్లి మహేష్ తదితరులు ఉన్నారు.

